17 వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 4 డిసెంబర్ 2023
పేజీలు : 9

# ఆమనగల్లులో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03) : కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన భార్య మాధవి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో ఆమె ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## విజేతలు వీరే...



మహేశ్వరం : పట్లోళ్ల సబితారెడ్డి



చేవెళ్ల : కాలె యాదయ్య



రాజేంద్రనగర్ : టి.ప్రకాశ్‌గౌడ్



ఇబ్రహీంపట్నం : మల్‌రెడ్డి రంగారెడ్డి



షాద్‌నగర్ : వీర్లపల్లి శంకర్



కల్వకుర్తి : కసిరెడ్డి నారాయణరెడ్డి



కొడంగల్ : రేవంత్‌రెడ్డి



వికారాబాద్ : గడ్డం ప్రసాద్‌కుమార్



పరిగి : టీ.రామ్మోహన్‌రెడ్డి



తాండూరు : కొత్త మనోహర్‌రెడ్డి

## వికారాబాద్ 'హస్త'గతం

# రంగారెడ్డిలో కారుదే జోరు

- తాండూర్‌లో పైలెట్‌ను మట్టికరిపించిన మనోహర్ రెడ్డి
- కొడంగల్‌లో నరేందర్ రెడ్డిని చిత్తు చేసిన రేవంత్
- వికారాబాద్‌లో గడ్డం ప్రసాద్‌కు పట్టం
- పరిగిలో టి.రామ్మోహన్‌రెడ్డికి ఛాన్స్
- మహేశ్వరంలో సబితారెడ్డి, చేవెళ్లలో యాదయ్య హ్యాట్రిక్ విక్టరీ
- రాజేంద్రనగర్‌లో ప్రకాశ్ నాలుగోసారి
- గ్రేటర్ పరిధిలోని శేరిలింగంపల్లి, ఎల్.బీ.నగర్‌లలో కారుదే విక్టరీ
- మేడ్చల్‌లోనూ బీఆర్‌ఎస్‌దే ఆధిపత్యం
- కాంగ్రెస్ ఖాతాలోకి ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి, షాద్‌నగర్

రంగారెడ్డి / వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03) : ఆదివారం వెలువడిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఉమ్మడి రంగారెడ్డి (వికారబాద్, రంగారెడ్డి జిల్లాలు) జిల్లాలో మిశ్రమ ఫలితాలు వెల్లడయ్యాయి. వికారాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు గాను నాలుగింటిని కాంగ్రెస్ హస్తగతం చేసుకోగా... రంగారెడ్డి జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో మూడు కాంగ్రెస్, మరో ఐదు స్థానాలను బీఆర్‌ఎస్ సొంతం చేసుకుంది. పాత రంగారెడ్డి జిల్లాలో భాగమైన మేడ్చల్ మల్కాజిగిరిలోని మూడు స్థానాలకు గాను మూడింటిలో బీఆర్‌ఎస్ పాగా వేసింది. ఆదినుంచి మహేశ్వరం, మిగతా 4లో

## ఇంద్రన్న యాదిలో సబితమ్మ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03) : మహేశ్వరం నియోజకవర్గంలో మూడో సారి విజయం సాధించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాజీమంత్రి సబితా రెడ్డి ఆదివారం నాడు రాత్రి స్వగ్రామమైన కౌకుంట్లలోని స్వర్గీయ ఇంద్రారెడ్డి సమాధి వద్దకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ఇంద్రారెడ్డి సమాది వద్ద నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన సబితరెడ్డికి ఆ గ్రామ సర్పంచ్ గాయత్రి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

## మహేశ్వరం బీజేపీ శ్రేణులకు, ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు

### అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03) : బీజేపీని గెలిపించాలని అహర్నిశలు శ్రమించిన కమలదళ శ్రేణులు, అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది, ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులు, మేధావులు, యువకులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు ఆ పార్టీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. ఓటమి చవిచూసినప్పటికీ... మీ అందరి కృషితో దాదాపు లక్ష మంది ఓటర్ల మనసు గెలిచుకున్నాం. ఇదే స్ఫూర్తిగా భవిష్యత్‌లోనూ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం అని అందెల శ్రేణులకు ధైర్యం చెప్పారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం. గెలిచిన బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి, అధికారంలోకి రాబోతున్న కాంగ్రెస్‌కు ఈ సంద ర్భంగా ఆయన శుభాభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలపై భవిష్యత్తులోనూ గళం ఎత్తుతామని, ఏ ఒక్కరూ అధైర్యపడొద్దని మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ విన్నవించుకుంటున్నానని అందెల పిలుపునిచ్చారు.

యాచారం, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03) : 2023 శాసనసభ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆదివారం ఫలితాల అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని బాలరాజు గౌడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ ఓట్లేసి గెలిపించినందుకు మున్సిపాలిటీ ప్రజలకు అభినందనలు తెలిపారు.ఆదిభట్లలో కౌన్సిలర్ నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ మామ. పల్లె రజినీకాంత్ గౌడ్. పల్లె బాబు గౌడ్. తదితరులు పాల్గొన్నారు.బొంగులూరు లో కౌన్సిలర్లు. మర్రి

## ఆదిభట్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ సంబరాలు

అర్చన రామ్ రెడ్డి. కుంట్ల మౌనిక ఉదయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలందరూ కలిసి చౌరస్తాలో బాణ సంచాలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీ పటేల్ గూడ లో కౌన్సిలర్ కామన్న యాదగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ప్రజల గెలుపని ప్రజల కోసం ఎల్లవేళలా రుణపడి ఉంటామని వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య. పాశం శ్రీనివాస్ గౌడ్. పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తాండూరులో బోసిపోయిన పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం

## ★ రోహిత్ రెడ్డి ఓటమి చెందడంతో కళ తప్పిన ఇల్లు ★ రోహిత్ రెడ్డి అతి విశ్వాసమే కొంప ముంచింది





తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 03)ః రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఉన్న వికారాబాద్ జిల్లా తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం పూర్తిగా బోసిపోయింది. తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాగంగా ఆదివారం నాడు వెలువడిన ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన రోహిత్ రెడ్డి ఓటమి చెంది,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి అత్యధిక మెజారిటీ తో విజయం సాధించారు. తమ గెలుపుపై రోహిత్ రెడ్డి ఎన్నో ఆశలు పెట్టుకున్నపటికిని నిరాశనే మిగిలింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అంటే 2018లో రోహిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొంది వెనువెంటనే అధికార టిఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు.మంత్రి మహేందర్ రెడ్డి తో పోటీ పడి గెలుపొందిన రోహిత్ రెడ్డి కొద్దికాలంలోనే అధికార టిఆర్ఎస్ పార్టీలో చేరడం,ఇద్దరి మధ్యలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న మాదిరిగా, బిఆర్ఎస్ లో రెండు గ్రూపులుగా విడిపోయి రాజకీయాలు చేశారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ఇద్దరు ఒక్కటైనప్పటికిని రెండు వర్గాలకు చెందిన నేతలు విడివిడిగా ఉంటూ ఎన్నికల ప్రచారం ప్రారంభం తర్వాత మంత్రి మహేందర్ రెడ్డి గ్రూపుకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.రోహిత్ రెడ్డి ఎంతో ధీమా తో ముందుకు సాగుతూ యబ్బై వేల మెజారిటీ తో గెలుపొందుతున్నట్లు తరచుగా ప్రకటనలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ డీసీసీబీ ఛైర్మెన్ గా కొనసాగుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరిన మనోహర్ రెడ్డి తనదైన శైలిలో ముందుకు సాగుతూ పట్టు సాధించారు.రోహిత్ రెడ్డి వ్యవహార శైలి సరిగ్గా లేకపోవడంతో పాటు తన కుటుంబ సభ్యులు, కొందరు నేతలు దౌర్జన్యాలకు,భూ కబ్జాలకు పాల్పడడం, బెదిరింపులకు దిగడంతో వ్యవహారం బెడిసికొట్టింది. రోహిత్ రెడ్డి తనకు నమ్మకంగా ఉంటూ గతంలో పనిచేసిన వారిని దూరం పెట్టి, మోసం చేసిన వారిని పక్కకు చేర్చుకొని అండగా ఉండడంతో చాలా మంది వ్యతిరేకం అయ్యారు. రోహిత్ రెడ్డి చుట్టూ ఉన్న కొందరు బ్రోకర్ నేతలు ఆయనను తప్పుదోవ పట్టించి పబ్బం గడుపుకోవడం, ప్రజల్లో వారికి కొద్దిగా కూడా విశ్వాసం లేకపోవడం తో ఈ ఎన్నికల్లో తీవ్ర నష్టం జరిగిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి విచినప్పటికిని ఇక్కడ ఆ పరిస్థితి లేదని, ఎన్నికలకన్న ముందు నాలపై రోజుల ముందు వచ్చిన మనోహర్ రెడ్డి ఈ ప్రాంతంలో పట్టు బాగా సాధించారు.ఎమ్మెల్యే కు ఉన్న మైనస్ పాయింట్లను మనోహర్ రెడ్డి క్యాచ్ చేసుకోవడం తోనే విజయం సాధించారని చెప్పవచ్చు. ఎమ్మెల్యే దగ్గర కొందరు షాడో ఎమ్మెల్యే లుగా తయ్యారవ్వడం తో కూడా ఆయనను కొంపముంచారని ప్రచారం సాగుతోంది. మోహినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన కేసు తర్వాత రోహిత్ రెడ్డికి ప్రత్యేక పోలీసు బలగాలను కేటాయించారు. దాంతో పాటు పెద్ద సంఖ్యలో సివిల్ పోలీసులు కూడా రక్షణ కల్పిస్తూ రోహిత్ రెడ్డి కనుసన్నుల్లోనే వ్యవహారాన్ని సాగించారు. ఎప్పుడు చూసినా పెద్ద సంఖ్యలో కనిపించే పోలీసు బలగాలు, రాజకీయ నేతలు, కార్యకర్తలు ఆదివారం మధ్యాహ్నం తర్వాత అందరూ కనుమరుగయ్యారు. పట్టణంలోని ఇందిరా నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే నివాసం,హైద్రాబాద్ రోడ్డు మార్గంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బోసిపోయాయి.అక్కడక్కడ ఒక్క వ్యక్తి కూడా కనిపించకపోవడం గమనార్హం.. రాజకీయ అధికార బలం అంటే ఇదేనేమో అని ప్రతి ఒక్కరూ చర్చించుకుంటున్నారు.

# పరిగిలో కాంగ్రెస్ విజయం...

## ★24,013 మెజార్టితో గెలుపొందిన టిఆర్ఆర్

## ★ప్రతి రౌండ్ లో మెజార్టీ సాధించిన టిఆర్ఆర్



పరిగి,మేజర్ న్యూస్ (డిసెంబర్03). పరిజగి నియోజకవర్గ శాసనసభ్యులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తన ప్రత్యర్థైన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి పై 24,013 మెజారిటీతో గెలుపొందారు. గత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి పై కొప్పుల మహేష్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించారు. మళ్లీ 2023లో ప్రస్తుతం జరిగిన ఈ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఇద్దరు బరిలోకి దిగి పోటీ చేశారు. 2018 ఎన్నికల్లో మహేశ్ రెడ్డి చేతిలో ఓటమిపాలైన టి.రామ్మోహన్ రెడ్డి తిరిగి 2023 ఎన్నికల్లో భారీ మెజారిటీతో అదే అభ్యర్థి అయిన మహేశ్ రెడ్డి పై గెలుపు సాధించారు. ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.★ప్రతి రౌండ్ లో మెజార్టీ సాధించిన టిఆర్ఆర్...పరిగి నియోజకవర్గంలో మొత్తం 259422 ఓటర్లు ఉండగా 198548 ఓట్లు పోల్ అయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం 305 పోలింగ్ బూతులు ఉన్నాయి. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను 22 రౌండ్లను ఏర్పాటు చేశారు ప్రతి రౌండ్లో 14 టేబుల్ లను ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ మొదలుపెట్టారు. మొదటి రౌండ్ నుండి చివరి రౌండర్ వరకు ప్రతి రౌండ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదిక్యం కనబరిచారు.★1 రౌండ్ నుండి 22 రౌండ్ వరకు కౌంటింగ్ వివరాలు...1వ రౌండ్ లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3988 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డికి 4713 ఓట్లు వచ్చాయి. దీంతో తోలి రౌండ్ లోనే కాంగ్రెస్ పార్టీకి 725 ఆధిక్యత లభించింది.2వ రౌండులో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3641 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 5201 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 1560 ఆధిక్యత లభించింది.3వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3981 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4795 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 814 ఆధిక్యత లభించింది.4వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3760 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4788 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 1028 ఆధిక్యత లభించింది.5వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 2797 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4293 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 1496 ఆధిక్యత లభించింది.6వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3422 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4627 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 1205 ఆధిక్యత లభించింది.7వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 2799 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4390 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 1591 ఆధిక్యత లభించింది.8వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 2740 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4851 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 2111 ఆధిక్యత లభించింది.9వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3067 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 3866 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 799 ఆధిక్యత లభించింది.10వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 2723 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 3664 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 941 ఆధిక్యత లభించింది.11వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 2481 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 3937 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 1456 ఆధిక్యత లభించింది.12వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3255 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 3813 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 558 ఆధిక్యత లభించింది.13వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3538 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 3992 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 454 ఆధిక్యత లభించింది.14వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3727 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4677 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 950 ఆధిక్యత లభించింది.15వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 408 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4830 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 812 ఆధిక్యత లభించింది.16వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3117 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4717 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 1600 ఆధిక్యత లభించింది.17వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3556 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4451 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 1161 ఆధిక్యత లభించింది.18వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3750 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4554 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 804 ఆధిక్యత లభించింది.19వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3422 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4320 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 898 ఆధిక్యత లభించింది.20వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3345 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 3823 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 478 ఆధిక్యత లభించింది.21వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 3706 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 4316 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 610 ఆధిక్యత లభించింది.22వ రౌండులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 2970 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంమ్మోహన్ రెడ్డికి 3666 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 696 ఆధిక్యత లభించింది.మొత్తం 22 రౌండులో బీ ఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి 74523 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి 98536 ఓట్లు వచ్చాయి. దీంతో ఈ వి ఎం లో లెక్కించిన ఓట్లలో 22481 ఓట్ల ఆధిక్యం రాగ పోస్టల్ బ్యాలెట్ లో 1475 మెజార్టీ వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 23956 ఓట్లతో భారీ మెజారిటీ తో గెలుపొందారు.

## నారాయణరెడ్డి గెలుపుతో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 3 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం సాధించడం పట్ల ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. గ్రంధాలయ సమస్త మాజీ డైరెక్టర్ వసువుల జంగయ్య.మాజీ ఎంపిటిసి గుర్రం కేశవులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడం అభినందించదగ్గ విషయం అన్నారు. త్వరలోనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వర్కాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు




ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 3 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆదివారం ఇబ్రహీం పట్నం మండలం, మంగళపల్లి గ్రామ సమీపంలో ఉన్న సివిఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో కల్వకుర్తి నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థి ఆచారి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం సాధించారు. మొదటి రౌండ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నారాయణరెడ్డి ఆదిక్యం కనబరిచారు. మొత్తం 19 రౌండ్లలో కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదిక్యం కనబరిచి చివరకు పోస్టల్ బ్యాలెట్ వోట్లతో కలిపి 5410 వోట్లతో గెలుపొందారు. బిజెపి అభ్యర్థి ఆచారికి 69 వేల 969 వోట్లు రాగా కసిరెడ్డి నారాయణరెడ్డి కి 75058 వోట్లు వచ్చాయి. బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ కు 42638 ఓట్లు పోలయ్యాయి. కల్వకుర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ కసిరెడ్డి నారాయణరెడ్డి కి గెలువు పత్రం అందజేశారు.

# కార్యకర్తల కష్టం ఫలించింది



కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 3) : ప్రజల ఆకాంక్ష కోరికా కలా సాకారం ఆయిది .ప్రతి ఒక్క కార్య కర్త కష్టం ఫలించింది .అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ప్రజలకు ఉద్యోగస్తులకు రైతు కూలీలకు అధికారులకు అనధికారులకు విర్లపల్లి శంకర్ కు సేవ చేసే అవకాశం కల్పించిన షాద్ నగర్ ప్రజానీకానికి కృా ఎతజ్ఞతలు మేజర్ న్యూస్ తో తెలిపిన కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం.

# కాంగ్రెస్‌కి అండగా కేశంపేట్

కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 3) : ఆదివారంవెలుబడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కేశంపేట్ మడలం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచింది. మండల పరిధిలోని 29 గ్రామాల పరిధిలో 43 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఆదివారం వచ్చిన ఫలితాల్లో మండలంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంజయ్య యాదవ్ కు ఏక్లాస్ ఖాన్ పేట 479, పోమాలపల్లి 44, చింతకుంటపల్లి 106, లే మామిడి 173, సంతపూర్ 67, కోనాయిపల్లి 30, దత్తాయపల్లి 11ల ఓట్ల మెజార్టీ వచ్చింది . అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కి పాపిరెడ్డి గూడ 158, ఇప్పలపల్లి 168, దేవుని గుడి తండా 5, కొండా రెడ్డిపల్లి 60, కేశంపేట 183, బైర్ ఖాన్ పల్లి 114, కాకునూరు 34, తొమ్మిది రేకుల 139, లింగందన 25, నిడదవెల్లి 118, బొదునంపల్లి 23, చౌలపల్లి 405, వేముల నర్వ 77, అల్వాల 95, పాటిగడ్డ 122, మంగళగూడ 66 ఓట్ల మెజార్టీ వచ్చింది. నిడదవెల్లి, బొదనంపల్లి గ్రామాల్లో అధికార బిఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పరిమితం కావడం జరిగింది. ఈ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నుండి వీర్లపల్లి శంకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరవున పోటీ చేసిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి 5271 ఓట్లు, బిజెపి పార్టీ అభ్యర్థి అందె బాబాయ్ కు 1408 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 12469, బీఅర్ఎస్ 11247 ఓట్లు వచ్చాయి. మండలంలో కాంగ్రెస్ పార్టీకి 1222 ఓట్ల మెజారిటీ వచ్చింది.

# మూగబోయిన ' ఆనందం'

## - 12672 ఓట్ల తేడాతో ఓటమి - క్యాడర్‌ను బలపర్చుకోవడంలో విఫలం..!



వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03)ః కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగిన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌తో పోటీ పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ 12672 ఓట్లతో ఓటమి పాలైనారు. అతివిశ్వాసమే డా. మెతుకు ఆనంద్ కొంప ముంచినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఆయన క్యాడర్ సరిగ్గా లేకపోవడంతోనే ఓటమి పాలైనారు. వికారాబాద్ అభివృద్ధికి అసెంబ్లీలో వివరించిన ప్పటికి నిధులు తీసుకురావడంతో విఫలం అయ్యినందున ఆయన పాలనను ప్రజలు తిరస్కరించారు. ఆయన పాలించిన 5 సంవత్సరాలలో ప్రజలు కోరుకున్న అభివృద్ధి చేయలేకపోయారు. మీతో నేను కార్యక్రమంతో ప్రతి రోజు గ్రామ గ్రామాన తిరిగినప్పటికి గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి చెందలేకపోవడమే ఓటమికి కారణం అయ్యింది. గతంలో బీఆర్ఎస్ పార్టీ గట్టిగా ఉన్నప్పటికి ఎమ్మెల్యే తీరు నచ్చక ముఖ్య నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో పార్టీకి మైనస్ అయ్యింది. వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సీటు విషయంలో.. ఎన్నికల ముందు ఆమె పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యే ఆనంద్ చేసిన అవినీతి ఆరోపణలు ప్రజలకు వివరించడంతో కూడా ఆనంద్‌కు నష్టం జరిగిందని చెప్పవచ్చు. అంతేకాకుండా అదే పార్టీలో ఉండి పలువురు కౌన్సిలర్లు డా. ఆనంద్‌కు వ్యతిరేకంగా పని చేయడంతో పార్టీకి తీవ్ర నష్టం జరిగింది. ఇదంతా ఆయన సరిదిద్దుకోకపోవడంమే ఆయన కొంప ముంచిందని చెప్పవచ్చు..

ఆ పార్టీ నాయకులే వెన్నుపోటు పొడిచారా..?

డా. మెతుకు ఆనంద్‌కు అదే పార్టీలో ఉంటూ తన ఓటమికి కారణం అయ్యినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయనపై వ్యతిరేకత ఉన్న కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు ఎన్నికల ప్రచారం చేయకపోగా... ఆనంద్ గెలువడని పలు సందర్భాల్లో ప్రజలకు రహస్యంగా చెప్పడంతో ప్రజల ఓట్లు కాంగ్రెస్ పార్టీవైపు వెళ్లాయని పలువురు చర్చించుకుంటున్నారు. తన వ్యవహార శైలే తనను ఓటమి పాలు చేసిందని చెప్పవచ్చు..

# తాండూరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడంతో సంబరాలు చేసుకున్న నేతలు, కార్యకర్తలు

-ఎక్కడ చూసినా సంబరాల్లో మునిగిపోయిన వైనం -మనోహర్ రెడ్డికి జైజై లు పలికిన నేతలు



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 03)ః తాండూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి గెలుపు పట్ల ఆదివారం నాడు ఎక్కడ చూసినా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీచడం తోపాటు తాండూరులో తనదైన శైలిలో ప్రత్యేకతను సంతరించుకొని ఉన్న మనోహర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని ఢీ కొట్టి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దింతో తాండూరు పట్టణం తోపాటు నియోజకవర్గం లోని తాండూరు,పెద్దేముల్, బషీరాబాద్,యాలాల్,కోట్ పల్లి మండల కేంద్రాల తోపాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి గెలుపు పట్ల పెద్ద ఎత్తున బాణాసంచలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఎక్కడ చూసినా మనోహర్ రెడ్డి-కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ ఆ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు.ఆదివారం సాయంత్రం పూట ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ సంబరాల తో ఆయ ప్రాంతాలు దద్దరిల్లిపోయాయి.

# వికారాబాద్‌లో చరిత్ర తిరగరాసిన ప్రసాదన్న.....

-ఒక్కసారి ఓడితే మళ్లీ గెలవరన్న సెంటిమెంట్‌కు బ్రేక్..! -ముచ్చటగా మూడోసారి గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్03)ఃవికారాబాద్ సెంటిమెంట్‌కు బ్రేక్ పడింది.వికారాబాద్ నియోజకవర్గం ఏర్పాడినప్పటి నుంచి పోటి చేసి ఒక్కసారి ఓడితే మళ్లీ ఇప్పటి వరకూ గెలిచిన పాపాన పోలేదు.తొలిసారిగా ఆ సెంటిమెంట్‌ను కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ చరిత్రను తిరగరాశారు. వికారాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ముచ్చటగా మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.2008లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం జరుగుతున్న సమయంలో అప్పటి వికారాబాద్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎ.చంద్రశేఖర్ రాజీనామా చేయడంతో వికారాబాద్ నియోజరవర్గానికి ఉప ఎన్నిక జరగింది.ఆ ఉప ఎన్నికల్లో గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తొలిసారి చంద్రశేఖర్ పై గెలుపోందారు.ఆ తర్వాత 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి చంద్రశేఖర్‌పై 2వ సారి గెలిపొందారు.2009లో గెలిచిన తర్వాత ఆయన మంత్రిగా పనిచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసి అప్పటి టీఆర్ఎస్ అభ్యర్థి బి.సంజీవరావు చేతిలో ఓడిపోయారు.అదే విధంగా 2018లో జరిగిన ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ తరుపున పోటీ చేసి టీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ చేతిలో ఓడిపోయారు.రెండూ ఎన్నికల్లో ఓడిపోయిన ప్రసాద్ కుమార్ కుంగిపోకుండా



ప్రజల మద్యే ఉండి వారి అభిమానం పొందారు.వికారాబాద్ నియోజకవర్గంలో ఒక్క సారి ఓడిన ఎమ్మెల్యే అభ్యర్థి మళ్లీ గెలవరని అందరూ చర్చించుకున్న ప్రసాద్ కుమార్ అవేవి పట్టించుకోకుండా 2023లో మళ్లీ కాంగ్రె స్ తరుపున పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్‌పై అత్యధిక మెజార్టీతో గెలుపోందారు.అనావాయితీగా ఉన్న వికారాబాద్ సెంటిమెంట్‌ను బ్రేక్ చేసి ముచ్చటగా మూడోసారి గెలిచి వికారాబాద్ చరిత్రను తిరగరాశారు.

# వికారాబాద్‌లో గడ్డం ప్రసాద్ కుమార్..

– తాండూరులో బుయ్యని మనోహర్ రెడ్డిల గెలుపుతో గ్రామ గ్రామాన సంబరాలు



కోటపల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03): గత రెండు నెలల కాలం పాటు అసెంబ్లీ ఎన్నికల లో భాగంగా హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం లో భాగంగా వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా బిఆర్ఎస్ పార్టీ తరపున బరిలో నిలిచిన మెతుకు ఆనంద్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ 12,868 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ గ్రామాన విజయోత్సవ ర్యాలీలను నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. కోటపల్లికి సంబంధించిన ఆరు పంచాయతీలు తాండూర్ నియోజకవర్గంలో ఉండడం తాండూరు నుండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పైలట్ రోహిత్ రెడ్డి బరిలో ఉండగా ఆయనపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి పోటీ చేసి విజయం సాధించారు దీంతో కోటిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ విజయోత్సవ ర్యాలీలు చేశారు.

# యాచారంలో కాంగ్రెస్ విజయోత్సవ సంబురాలు

- ▶▶ స్వీట్లు తినిపించుకున్న నాయకులు కార్యకర్తలు
- ▶▶ కాంగ్రెస్ పార్టీకి విజయం అందించిన ప్రజలకు ధన్యవాదాలు
- ▶▶ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల భాస్కర్



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 03): కాంగ్రెస్ పార్టీ మల్ డ్డి రంగారెడ్డి గెలువు ప్రజల విజయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల భాస్కర్ అన్నారు. ఆదివారం యాచారంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కునరసింహ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి. పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.చింతపట్లలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మల్ రెడ్డి రంగారెడ్డి గెలువు కోసం ప్రజలు కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అమ్మావత సాగర్. సర్పంచ్ లిక్కి సరిత. నాయకులు ఇటికాల లక్ష్మారెడ్డి. లిక్కి సుధాకర్ రెడ్డి.



గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు మస్కు లక్ష్మమ్మ. మచ్చ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.మాల్ లో డాక్టర్ గుండ్లపల్లి మురళి ఆధ్వర్యంలో సాగర్ హైవే రోడ్డులో అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా లు కాల్చి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రంగారెడ్డి విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్కెట్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అనే నినాదాలు చేశారు. మాల్ నుండి అత్యధికంగా మెజార్టీ ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్. మాజీ సర్పంచ్ జాంగిర్. వరికుప్పల తిరుమలేష్. చిన్నోళ్ల మల్లేష్. శ్రీనివాస్ . వార్డ్ మెంబర్ కృఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి....



బొంరాస్‌పేట్,మేజర్‌న్యూస్ (డిసెంబర్03)ఃరోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బొంరాస్ పేట్ మండలంలోని బొట్లవాణి తండా, హైదరాబాద్, బీజాపూర్ 163 జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే, స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ యాదవ్ (35) పరిగి వైపు వెళ్తుండగా,బొట్లవాణి తాండ బాలికల ఆశ్రమ పాఠశాల దగ్గర బాలికను (వైశాలి 11ను) ఢీకొన్నాడు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని కోడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అప్పటికే కృష్ణ యాదవ్ మరణించినట్లు వైద్యులు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు కృష్ణ యాదవ్ హోంగార్డుగా హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.బాలిక ఎడమ కాలుకు తీవ్ర గాయపడంతో కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలియజేశారు.

## వికారాబాద్ 'హస్త'గతం

# రంగారెడ్డిలో కారుదే జోరు



**మొదటిపేజీ తరువాయి...** రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, కల్వకుర్తి నియోజకవర్గాలపై ఆశలు పెట్టుకున్న కమలదళం పూర్తిగా నిరాశకు గురైంది. మహేశ్వరం, కల్వకుర్తిల్లో కనీసం రెండోస్థానంలోనైనా నిలిచిన బీజేపీ కష్టపడితే విజయావకాశాలున్నాయని బలంగా నమ్మిన రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఎల్.బి.నగర్ లలో మూడో స్థానానికి పరిమితమైంది. ఎన్నో సమీకరణల కారణంగా ఆఖరి క్షణంలో టికెట్ దక్కించుకున్న షాద్‌నగర్ అభ్యర్థి అందె బాబయ్య పూర్తిగా చతికిలబడి నాలుగోస్థానానికి పడిపోయి డిపాజిట్ కోల్పోయినంత పనయ్యింది. ఇక్కడి నుంచి బీజేపీ టికెట్ ఆశించి భంగపడ్డ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి బీజేపీ రెబల్ అభ్యర్థిగా ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి టికెట్ తెచ్చుకొని అనూహ్యంగా మూడోస్థానంలో నిలిచి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశారు.

***ఇదిలా ఉంటే...*** వికారాబాద్ జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పాగా వేసి క్లీన్‌స్వీప్ చేసింది. మొత్తంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మొత్తం నియోజకవర్గాల ఫలితాలను పరిగణలకి తీసుకుంటే... ఓవరాల్‌గా బీఆర్ఎస్ ఆధిక్యాన్ని కనబర్చినట్లు స్పష్టమవుతుంది.

వికారాబాద్ జిల్లాలోని 4 స్థానాలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేశారు.జిల్లాలో వీచిన కాంగ్రెస్ గాలిలో కారు పార్టీ కొట్టుకుపోయింది.జిల్లాలోని 4 స్థానాల్లో బీఆర్ ఎస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు.ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి 4 నియోజకవర్గాలైన కొడంగల్,పరిగి,వికారాబాద్,తాండూరులలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది.కాంగ్రెస్ జోరుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు చతికిలపడ్డారు.తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి చేతిలో ఓటమి చెందగా, కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుముల రేవంత్ రెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు.వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ చేతిలో ఓడిపోయారు.పరిగి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కె.మహేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.రాంమ్మోహన్ రెడ్డి చేతిలో ఓటమి చెందారు.జిల్లాలోని కొడంగల్,పరిగి,వికారాబాద్ నియోజకవర్గాల్లో మొదటి రౌండ్ నుంచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల హవానే కొనసాగింది. తాండూరు నియోజకవర్గంలో మాత్రం మొదటగా బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డికి లీడ్ రాగా ఆ తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి లీడ్ కొనసాగించారు.కొడంగల్ కాంగ్రెస్ అభ్యర్థి ఎ.రేవంత్‌రెడ్డికి 107429 ఓట్లు పోలవ్వగా,బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి 74897 ఓట్లు పోలయ్యాయి.పట్నం నరేందర్ రెడ్డి పై రేవంత్ రెడ్డి 32532 ఓట్ల తేడాతో గెలుపొందారు. అదే విధంగా వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌కు 86478 ఓట్లు పోలవ్వగా,బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ కు 73806 ఓట్లు పోలయ్యాయి.డా.మెతుకు ఆనంద్ పై గడ్డం ప్రసాద్ కుమార్ 12672 ఓట్ల తేడాతో గెలుపొందారు.అదే విధంగా పరిగి నియోజకవర్గంలో మొదటి రౌండ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి టి.రాంమ్మోహన్ రెడ్డి హవా కొనసాగింది.బీఆర్ఎస్ అభ్యర్థి కె.మహేష్‌రెడ్డికి ఓట్లు 74227 పోలుకాగా,కాంగ్రెస్ అభ్యర్థి టి.రాంమ్మోహన్‌రెడ్డికి 98183 ఓట్లు పోలయ్యాయి.కాంగ్రెస్ అభ్యర్థి టి.రాంమ్మోహన్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డిపై 23956 భారీ ఓట్ల తేడాతో గెలుపొందారు.అదే విధంగా తాండూర్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి గెలుపొందారు.పైలెట్ రోహిత్‌రెడ్డికి 78079 ఓట్లు పోలవ్వగా, కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డికి 84662 ఓట్లు పోలయ్యాయి. పైలెట్ రోహిత్‌రెడ్డిపై మనోహర్ రెడ్డి 6583 ఓట్లతో గెలుపొందారు.జిల్లాలో గెలుపొందిన 4 నియోజకవర్గాల అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రొసిడింగ్‌లను అందజేశారు.

**సంబరాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు..నైరాశ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థులు**

కొడంగల్, పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎ.రేవంత్ రెడ్డి తరపున ఆయన సోదరులు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి,టి.రాంమ్మోహన్ రెడ్డి,గడ్డం ప్రసాద్ కుమార్,బుయ్యని మనోహర్ రెడ్డిలుపైలెట్ రోహిత్‌రెడ్డిలు కౌంటింగ్ కేంద్రం నుంచి అనందంతో బయటకు రాగా,ఓటమి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులు పట్నం నరేందర్ రెడ్డి,పైలెట్ రోహిత రెడ్డి, డా.మెతుకు ఆనంద్,కోప్పుల మహేష్ రెడ్డిలు నైరాశ్యంతో బయటకు వెళ్లారు. అదే విధంగా గెలుపొందిన అభ్యర్థులు వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్‌లో కేంద్రాల్లో ర్యాలీ తీసి సంబరాలు జరుపుకున్నారు.

**ఓట్ల లెక్కింపు ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించిన కలెక్టర్,ఎస్పీ**

జిల్లాలోని 4 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పరిగి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో కొనసాగాగ ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కలెక్టర్ నారాయణ రెడ్డి,ఎస్పీ ఎన్.కోటి రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు.ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోభస్తు ఏర్పాటు చేశారు.

### చేవెళ్ల నియోజకవర్గం (ఎస్సీ)





| కాలె యాదయ్య | పామెన భీం భరత్ | కె.ఎస్.రత్నం |
|---|---|---|
| విజయం | సమీప ప్రత్యర్థి | మూడోస్థానం |
| బీఆర్ఎస్ | కాంగ్రెస్ | బీజేపీ |
| 46,629 | 46,367 | 27,260 |
| 268 మెజారిటీ | | |

### రాజేంద్రనగర్ నియోజకవర్గం





| టి.ప్రకాశ్‌గౌడ్ | టి.శ్రీనివాస్‌రెడ్డి | కె.నరేందర్ |
|---|---|---|
| విజయం | సమీప ప్రత్యర్థి | మూడోస్థానం |
| బీఆర్ఎస్ | బీజేపీ | కాంగ్రెస్ |
| 1,19,647 | 87,803 | 80,407 |
| 31,844 మెజారిటీ | | |

### మహేశ్వరం నియోజకవర్గం





| సబితారెడ్డి | అందెల శ్రీరాములు | కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి |
|---|---|---|
| విజయం | సమీప ప్రత్యర్థి | మూడోస్థానం |
| బీఆర్ఎస్ | బీజేపీ | కాంగ్రెస్ |
| 1,25,549 | 99,391 | 70,616 |
| 26,158 మెజారిటీ | | |

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గం





| మల్‌రెడ్డి రంగారెడ్డి | మంచిరెడ్డి కిషన్‌రెడ్డి | దయానంద్ గౌడ్ |
|---|---|---|
| విజయం | సమీప ప్రత్యర్థి | మూడోస్థానం |
| కాంగ్రెస్ | బీజేపీ | బీజేపీ |
| 1,24,447 | 84,320 | 15,064 |
| 40,127 మెజారిటీ | | |

### షాద్‌నగర్ నియోజకవర్గం





| కె.శంకరయ్య | వై.అంజయ్య యాదవ్ | పి.విష్ణువర్ధన్‌రెడ్డి |
|---|---|---|
| విజయం | సమీప ప్రత్యర్థి | మూడోస్థానం |
| కాంగ్రెస్ | బీఆర్ఎస్ | ఏఐఎఫ్‌బి |
| 77,817 | 70,689 | 31,651 |
| 7,128 మెజారిటీ | | |

### కల్వకుర్తి నియోజకవర్గం





| కె.నారాయణరెడ్డి | టి.ఆచారి | జైపాల్ యాదవ్ |
|---|---|---|
| విజయం | సమీప ప్రత్యర్థి | మూడోస్థానం |
| కాంగ్రెస్ | బీజేపీ | బీఆర్ఎస్ |
| 75,379 | 69,969 | 42,638 |
| 5,410 మెజారిటీ | | |

# వీర్లపల్లి విజయోత్సవ ర్యాలి

- కట్టలు తెగిన అభిమానం
- కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు
- స్వేచ్ఛా పావురాన్ని ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్03) : కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఘన విజయం సాధించడంతో షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. వీర్లపల్లి శంకర్ విజయం ఖరారు కాగానే ఒకవైపు కౌంటింగ్ కేంద్రం పరిధిలోనే అక్కడున్న నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వీర్లపల్లి శంకర్‌ను తమ భుజాలకు ఎత్తుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వేచ్ఛా పావురాన్ని ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి.. ప్రజలకు స్వేచ్ఛాయుత జీవితాన్ని అందిస్తున్నామని ప్రకటించారు. మరోవైపు తిమ్మాపూర్, కొత్తూరు, చంద్రాయనగూడ, లింగారెడ్డి గూడ, నందిగామ తదితర ప్రాంతాలలో రహదారులపై పూలమాలలు పట్టుకొని వేచి ఉన్న కార్యకర్తలు నృత్యాలు చేస్తూ బాట సంచా కాలుస్తూ సందడి చేశారు. ఇంకోవైపు షాద్‌నగర్ పట్టణంలో మైనారిటీ నాయకుడు జమృత్ ఖాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పట్టణ కూడలికి చేరుకున్న అభిమానులు ఊరేగింపుగా ఫరూఖ్‌నగర్ మండల కేంద్రం వద్దకు వెళ్లి కౌంటింగ్ హాలు నుంచి తిరిగి వస్తున్న వీర్లపల్లి శంకర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆయనకు తలపాగా పెట్టి వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. తనను గెలిపించిన ప్రజలకు శంకర్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు విజయం అందించడానికి పగలు రాత్రి ఎంతగానో శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం వారికే అంకితం అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు తనకు ఘన విజయాన్ని అందించి ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిస్వార్థ పాలనతో, అంకిత భావంతో పనిచేసి షాద్‌నగర్ ప్రజల రుణం తీర్చుకుంటానని శంకర్ వెల్లడించారు.

### శేరి లింగంపల్లి

| | | | |
|---|---|---|---|
| 1. విజేత | అరికపూడి గాంధీ | బీఆర్ఎస్ | 1,56,577 |
| 2. సమీప పత్యర్థి | వి.జగదీశ్వర్ | కాంగ్రెస్ | 1,09,930 |
| 3. మూడోస్థానం | రవి కుమార్ యాదవ్ | బీజేపీ | 75,664 |
| | | | 46,647 మెజారిటీ |



### ఎల్బీ నగర్

| | | | |
|---|---|---|---|
| 1. విజేత | దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి | బీఆర్ఎస్ | 1,11,197 |
| 2. సమీప పత్యర్థి | సామ రంగారెడ్డి | బీజేపీ | 88,883 |
| 3. మూడోస్థానం | మధుయాష్కీ గౌడ్ | కాంగ్రెస్ | 83,157 |
| | | | 22,314 మెజారిటీ |



# కొడంగల్ ఎమ్మెల్యేగా ఎనుముల రేవంత్‌రెడ్డి



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 3): కొడంగల్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ పార్టీ హస్తగతమైంది. ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన రేవంత్‌రెడ్డి 32800 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఆదివారం పరిగిలో జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుముల రేవంత్‌రెడ్డికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలుపుకొని 32800 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి పోస్టల్ బ్యాలెట్‌తో కలుపుకొని 74897 ఓట్లు పోలయ్యాయి. రేవంత్‌రెడ్డి 32800 ఓట్ల తేడాతో పట్నం నరేందర్‌రెడ్డిపై విజయం సాధించారు. కౌంటింగ్‌లో మొదటి రౌండ్ నుంచి కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. పట్నం నరేందర్‌రెడ్డికి 74897 ఓట్లు రాగా మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థి బంటు రమేశ్‌కు 3988 ఓట్లు, నాలగవ స్థానంలో బీఎస్పీ అభ్యర్థి నర్మదా కిష్టప్పకు 1133 ఓట్లు పోలయ్యాయి.

### బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిపై 32800 ఓట్ల తేడాతో గెలుపు

రౌండ్ల వారీగా వివరాలు

మొదటి రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5503 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 4138 వచ్చాయి. రెండో రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 4848 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 3700, మూడో రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5113 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 3228, నాలగవ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5129 ఓట్లు రాగా పట్నం నరేందర్ రెడ్డికి 3840, 5వ రౌండ్‌లో 3546 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 3401, 6వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5301 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 4717, 7వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 6150 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 4349, 8వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5264 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 4128, 9వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 6254 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 3547, 10వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5467 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 3519, 11వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5986 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 2695, 12వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5593 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 3984, 13వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5656 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 3641, 14వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5457 ఓట్లు రాగా, పట్నం నరేందర్‌రెడ్డికి 3749, 15వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 4951 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 3451, 16వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5649 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 4023, 17వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5528 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 4064, 18వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 6474 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 3870, 19వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5668 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 4556, 20వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 3021 ఓట్లు రాగా పట్నం నరేందర్‌రెడ్డికి 2109 ఓట్లు పోలయ్యాయి. కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 2, 36, 625 ఓట్లు ఉండగా 1, 95, 163 ఓట్లు పోలయ్యాయి.

## రేవంత్ రెడ్డి గెలుపుకు కృషిచేసిన బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జయకృష్ణకు ఘనంగా సన్మానం....

బొంరాస్‌పేట్,మేజర్‌న్యూస్(డిసెంబర్03)ః మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయకృష్ణకు పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘన సన్మానం చేశారు. రేవంత్ రెడ్డి గెలుపు కోసమై జయ కృష్ణ, నరసింహనాయుడు లా ఆధ్వర్యంలో మండలంలోని మెట్లకుంట గ్రామం అత్యధిక మెజార్టీ 653 మెజార్టీ సాధించారు. ఈ సందర్భంగా జయకృష్ణ పార్టీ నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ....ఈ విజయం ప్రతి ఒక్క కార్యకర్తకు విజయమని ప్రతి కార్యకర్త కష్టమే నేటి ఫలితం ప్రతి కార్యకర్త రేవంత్ రెడ్డి గెలుపు తన లక్ష్యమై నిస్వార్థంగా పనిచేయడం వల్లే ఈ ఫలితం మనకందరికీ దక్కిందని, ఈ ఫలితం వచ్చిందని పొంగిపోకుండా రాబోయే స్థానిక సంస్థల ప్రతి ఎలక్షన్లలో ప్రతి కార్యకర్త ఇదేవిధంగా కలిసికట్టుగా పనిచేస్తే విజయాలన్నీ మనవేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోని కార్యకర్త ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నానని మర్చిపోవద్దని, నా ఊపిరి ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండదండలు ఉంటాయని నా శ్వాసక్తుల పనిచేసి ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటానని ఆయన అన్నారు. ఎవరికీ ఏ అవసరమున్న అన్నా అని అంటే నేను నీ ముందుండి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. గ్రామ, మండలంలోని ప్రతి ఒక్క ఓటర్ దేవుళ్ళకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలియజేశారు. ఇలాంటి విజయాలు సాధించడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొత్తమి కాదని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ



విజయోత్సవ ర్యాలీ డీజే టపాసుల మూతలతో బాజా భజంత్రీలతో వాడవాడలు తిరుగుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు దశరథ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు హాజీ బాబా, వి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ మల్లేశం నాయుడు, రఘుపతి రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బాబు మియా, శ్యామయ్య యాదవ్, షావుకారి చిన్న సత్తయ్య , షావుకారి చిన్న సత్తయ్య, హనుమంతు, వెంకటయ్య, శివ యాదవ్, వినోద్, బైరమ్ అశోక్, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

### - భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు -ఘనంగా సంబురాలు చేసుకున్న నాయులు




వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03)ః వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబురాలు మిన్నంటాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్‌పై మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ 12,672 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. పార్టీ నాయకులు పెద్ద ఎత్తున్న ప్రసాద్



కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నెపల్లిలో విజయోత్సవ ర్యాలీలో ప్రసాద్ కుమార్ ర్యాలీ అనంతరం హైదరాబాద్‌కు వెళ్లారు. అక్కడి నుండి వికారాబాద్ పట్టణంలో పార్టీ ముఖ్య నాయకులు ప్రధాన రోడ్డులో పెద్ద ఎత్తున్న పార్టీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. వరుసగా రెండు సార్లు ఓటమి చెందిన ప్రసాద్‌కుమార్ ఈ సారి గెలుపొందడంతో పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంతో సంబురాలు చేసుకున్నారు.

### అన్నోజిగూడలో బీఆర్ఎస్ పార్టీ వర్గాల విజయోత్సవ సంబరాలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 03) : మేడ్చల్ ఎమ్మెల్యేగా చామకూర మల్లారెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి స్వీట్లు తినిపించుకొని ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే మల్లారెడ్డిని గెలిపించాయని గుర్తు చేశారు. మల్లారెడ్డి గెలుపు కోసం సైనికులుగా నిరంతరం పని చేసిన కార్యకర్తలకు, నాయకులు, ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ బాలేష్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, అక్రమ్ అలీ, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజా నాయకుడిగా మల్లారెడ్డికి ఓటర్లు పట్టం కట్టడం హర్షణీయం

**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులపల్లి రమేష్**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 03) : నిరంతరం ప్రజలలో ఉంటున్న ప్రజా నాయకుడిగా చామకూర మల్లారెడ్డిని ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులపల్లి రమేష్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో స్థానిక సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఎమ్మెల్యేగా చామకూర మల్లారెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు తినిపించుకొని టపాకాయలు కాల్చి ఆదివారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డి ఓటమికి విపక్షాల పార్టీల నాయకులు ఎన్ని మాటలు చెప్పిన ప్రజలు మల్లారెడ్డికి ఓటు వేసి గెలిపించారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో సొంత నిధులతో అభివృద్ధి చేసిన ఘనత మల్లారెడ్డికే దక్కుతుందని అన్నారు. ఓటు వేసిన ఓటర్లకు, నిరంతరం మల్లారెడ్డికి గెలుపు కోసం సైనికులుగా పనిచేసిన ప్రతి కార్యకర్తలకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యరుకల దుర్గారాజు గౌడ్, దయ్యాల అంజనేయులు, జువ్వ స్వామి, పర్నాటి బాబు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్రి ఆనంద్, నాయకులు గ్యార రవి, తరిణే మహేంద్ర చారీ, పసుమాల బాలరాజ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికారాబాద్ నూతన ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన జి.సుభాష్ యాదవ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్03)ః వికారాబాద్ నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జి.సుభాష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య

సోమవారం
4 డిసెంబర్ 2023

# కల్వకుర్తి కాంగ్రెస్‌కు కంచుకోటగా నిరూపించిన కసిరెడ్డి గెలుపు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01): కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుతో మరోమారు నిరూపితమైందని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య అన్నారు. కల్వకుర్తి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో మొదటినుండి చివరి రౌండ్ వరకు అన్ని బూత్‌ల్లో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి మెజార్టీని కైవసం చేసుకోవడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో మాడ్గుల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్

**- ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసి కార్యదర్శి ఏర్పుల జంగయ్య**

సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకుల తో కలిసి ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కల్వకుర్తిలో కసిరెడ్డి గెలుపుతో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన కాంగ్రెస్ రుణం తీర్చుకోవడానికి అన్నివర్గాల ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించినట్లు తెలిపారు. కల్వకుర్తి అసెంబ్లి నియోజకవర్గ పోరులో కసిరెడ్డికి ప్రజల నుండి లభించిన ఆధరణను ఇతర ఏ పార్టీ ఢీకొట్టలేకపోయిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై కల్వకుర్తి నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందడం ఖాయమని ఏర్పుల జంగయ్య ధీమా వ్యక్తం చేశారు. కసిరెడ్డి గెలుపుకు రాత్రింబవళ్ళు కష్టించి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# మహేశ్వరంలో మూడో సారి విజయం సాధించిన సబితాఇంద్రారెడ్డి

**- 26,320 ఓట్ల ఆధిక్యతతో అందెల శ్రీరాములుపై గెలుపు -మూడవ స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చనగారి లక్ష్మారెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 03):మహేశ్వరం నియోజకవర్గంలో సబితాఇంద్రారెడ్డి ముచ్చటగా మూడవ సారి విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలల్లో తన సమీప బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌పై 26,320 ఓట్ల తెడాతో గెలుపొం దారు. కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మూడవ స్థానానికి పరిమితమయ్యారు. ఆదివారం సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 8 గంటలకు ఉద్యోగస్తుల పోస్టల్ బ్యాలట్‌తో లెక్కింపు ప్రారంభించారు.అనంతరం ఈవీఎంల ద్వారా 28 టేబుల్‌తో 20 రౌండ్లగా లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ బీజేపీ అభ్యర్థి శ్రీరాములు యాదవ్‌కు 1168, బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డికి 825, కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి 1126 , బీఎస్‌పీ అభ్యర్థికి 70 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 5,46,577 ఉండగా అందులో 302576 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డికి 1,25,416 ఓట్లు సాధించారు. బీజేపీ అభ్యర్థి శ్రీరాములు యాదవ్ 99,096 ఓట్లు సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 70,515 ఓట్లు సాధించారు. నోటాకు 2051 ఓట్లు వేసి తమ వ్యతిరేకతను చాటారు.



# ఏడుకొండల వెంకన్నకు శంకర్ అభిమాని

**కార్యకర్త ఆంజనేయులు మొక్కు నెరవేరింది**



కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ ) : నాయకుడిపై అభిమానం చూపించుకోవడానికి కార్యకర్తలు ఒక్కోక్క కార్యక్రమాలు చేస్తూ ఉంటారు అందులో బాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కనకమామిడి ఆంజనేయులు షాద్‌నగర్ శాసనసభ ఎన్నికల్లో వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలుపొందినట్లయితే ఏడుకొండల వెంకటేశ్వర స్వామికి తల నీలాలు సమర్పిస్తానని మొక్కుకున్నారు. ఆదివారం విడుదల అయిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ విజయం సాధించడం పట్ల మొక్కును వెంకటేశ్వర స్వామి అప్పజెప్పనున్నట్లు శంకర్ వీరాభిమాని కనక మామిడి ఆంజనేయులు తెలిపారు. గ్రామాబివృద్ధి కార్యక్రమంలో పాల్గోంటు పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తాన్న కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఇతన్ని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఆశిద్దాం.

# బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 03): మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ఆదివారం కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. మండలంలోని అన్నోజిగూడ గ్రామంలో సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిల్లీ జంగయ్య,గౌర్రెంకల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ కాలనీలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్03):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడంతో జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో షేక్ జహంగీర్ రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మస్నా రవికుమార్, నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బాబు,నరేందర్,నరసింహ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సబితమ్మ గెలుపుతో శ్రీరామ కాలనీలో సంబరాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్03):మహేశ్వరం నియోజకవర్గం లో సబితా ఇంద్రారెడ్డి భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా శ్రీరామ కాలనీలో బిఆర్ఎస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సబితమ్మ చేసిన అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులు ఉస్కెమూరీ నిరంజన్,మహిళా అధ్యక్షురాలు కర్నాటి పద్మ,నవపేట్ ఆంజనేయులు,భాస్కర్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సబితమ్మ గెలుపుతో మహేశ్వరం అభివృద్ధి మలుపు



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 03); ఆదివారం నాడు, ఇబ్రహీంపట్నం సి వి ఆర్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపులో మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి విజయం పట్ల బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి, పరస్పరం మితాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ ప్రజలు, 29వ డివిజన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# మహేశ్వరం గడ్డ-సబితమ్మ అడ్డ

**జల్ పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్03):మహేశ్వరం నియోజకవర్గం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో మహేశ్వరం గడ్డ-సబితమ్మ అడ్డా అని బిఆర్ఎస్ శ్రేణులు జల్ పల్లి లో సంబరాలు చేసుకున్నారు.ఆదివారం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ కొట్టడంతో జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకొని,డీజే ఆటపాటలతో బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంతో జై బీఅర్ఎస్,జై సబితమ్మ అనే నినాదాలతో జల్ పల్లి మున్సిపాలిటీ వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సబితమ్మ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అలాగే సబిత ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు జల్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ శ్రేణులు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాంజల జనార్ధన్,యంజల అర్జున్, సూర్ రెడ్డి సత్తిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి..అందుబాటులో ఉంటా

**తోకల శ్రీనివాస్ రెడ్డి**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 3):ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తున్నట్లు బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయాక ఆదివారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత ఎన్నికలలో ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తానని అన్నారు.ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తామన్నారు.ఈ పోరాటంలో తన వెన్నంటి నడిచిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ శ్రేణులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎవ్వరూ అధైర్య పడవద్దన్నారు. రానున్న రోజుల్లో మరింత వేగంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు.ప్రజలు మార్పును కోరుకున్నారని పేర్కొన్నారు.రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమన్నారని అన్నారు.

# మేడ్చల్‌లో గులాబీ గుబాళింపు...

## -ఐదు స్థానాల్లోనూ బిఆర్ఎస్ హవా - మేడ్చల్ నియోజకవర్గంలో 33,419 ఓట్ల మెజార్టీతో మల్లారెడ్డి గెలుపు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో ఈ ఎన్నికల్లోనూ గులాబీ గుబాలించింది. జిల్లాలోని ఐదు స్థానాలకు గాను ఐదింటిని గెలుచుకుని తన సత్తానుచాటుకుంది. రాష్ట్రంలోని ఇతర జిల్లాలో కాంగ్రెస్ హవా కొనసాగుతుండగా మేడ్చల్ జిల్లా బి.ఆర్.ఎస్ ఎదురొడ్డి నిలిచింది. జిల్లాలోని మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి, కూకట్పల్లి, కుత్బులాపూర్ లో బిఆర్ఎస్ ప్రత్యర్ధులను మట్టి జరిపించింది. జిల్లాలోని ఐదు నియోజక వర్గాలలో ఎదురులేని శక్తిగా నిలిచింది.



### మేడ్చల్‌లో మల్లారెడ్డి గెలుపు:

మేడ్చల్ నియోజకవర్గం నుండి బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి మల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్(జంగయ్య) పై 33,419 ఓట్లతో విజయం సాధించారు. మల్లారెడ్డి మొత్తం 186017 వోట్లు పొందారు.

### ఉప్పల్ లో బండారి లక్ష్మారెడ్డి విజయం



ఉప్పల్ నియోజకవర్గం నుండి బి.ఆర్.ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డిపై 49,429 వోట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇక్కడ బి.ఆర్.ఎస్ 132433 వోట్లు పొందగా, కాంగ్రెస్ 83,004 వోట్లు, బిజెపి 46,976 వోట్లు పొందారు.

### మల్కాజిగిరి లో మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు:



ఇక మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బి.ఆర్.ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మైనం పల్లి హనుమంత రావు పై 49,811 వోట్ల మెజార్టీ తో విజయం సాధించారు. ఇక్కడ బి.ఆర్.ఎస్ 1,24,683 ఓట్లు పొందగా, కాంగ్రెస్ 74,872 వోట్లు, బి.జే.పి 55,090 ఓట్లు సాధించుకుంది.



### కూకట్పల్లి లో బి.ఆర్.ఎస్ విజయం:

కూకట్పల్లి నియోజక వర్గం లోనూ బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు , కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ పై 70,387 వోట్ల ఆధిక్యంతో గెలుపొందారు. బి.ఆర్.ఎస్ అభ్యర్థి 1,35,635 పొందగా, కాంగ్రెస్ అభ్యర్థి 62,248 వోట్లు, జన సేన అభ్యర్థి 39,830 వోట్లు పొందారు.

### కుత్బుల్లాపూర్ నుంచి బి.ఆర్.ఎస్ అభ్యర్థి..వివేక్ గెలుపు:



అలాగే, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బి.ఆర్.ఎస్. అభ్యర్థి కే.పి.వివేకానంద గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత రెడ్డి పై 85,576 వోట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఇక్కడ బి.ఆర్.ఎస్ 1, 87,999 పొందగా, కాంగ్రెస్ అభ్యర్థి 1,01,554 వోట్లు, బి. జెపి 1,02,423 వోట్లు పొందారు.

## పరిగి ఎమ్మెల్యేగా రాంమ్మోహన్ రెడ్డి : ఆర్వో చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న టిఆర్ఆర్



పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్03). 2023 శాసనసభ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గ శాసనసభ్యులుగా డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం పరిగి మార్కెట్ యార్డులో జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో తన ప్రత్యర్ధి టిఆర్ఎస్ పార్టీకి చెందిన కొప్పుల మహేష్ రెడ్డి పై 23, 956 ఓట్ల మెజారిటీతో డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి గెలుపొందారు. పరిగి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయకుమారి సర్టిఫికెట్ ను అందజేశారు.

★ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం.....

★పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కచ్చితంగా అమలు చేస్తుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగా గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రమాణ స్వీకారం రోజే ఆరు గ్యారెంటీలపై సిఎం గ సంతకం చేస్తారని అదే రోజు నుండి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తారని తెలిపారు. డిసిసి అధ్యక్షులుగా ఉన్న తనకు వికారాబాద్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు పెట్టిన నమ్మకంతో పాటు నియోజకవర్గంలో తనకు భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తప్పకుండా ప్రజలకోసమే పనిచేస్తానని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## తాండూరులో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి

★ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైలెట్‌ను మట్టిలో కలిపిన మనోహర్ రెడ్డి ★ పార్టీ గాలి తోపాటు తనదైన శైలిలో విజయం సాధించిన మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 03): తాండూరు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి ఘనవిజయం సాధించారు.అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న పైలెట్ రోహిత్ రెడ్డిని ఢీ కొట్టి మట్టిలో కలిపి దాదాపుగా ఆరున్నర వేలకు పైగా మెజారిటీ తో విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల తోపాటు పోటీలో ఉన్న జనసేన, బీఎస్పీ పార్టీలు గాలిలో కలిసిపోయాయి. గెలుపొందుతానన్న ధీమాతో ఉన్న పైలెట్ రోహిత్ రెడ్డిని ఓడించి ఎవరూ ఊహించని విధంగా మనోహర్ రెడ్డి గెలుపొంది విజయకేతనం ఎగరవేశారు. ఎన్నికల ఫలితాలు వెల్లడి తర్వాత ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ నుండి గెలుపొందిన మనోహర్ రెడ్డి ఎంతో ఉషారుగా సంతోషం తో మీడియాతో మాట్లాడారు. తన గెలుపు కోసం నిరంతరం ఎంతో కృషి చేసి ముందుకు వచ్చిన నేతలు,కార్యకర్తలు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వారివారి కృషి వల్లనే తాను విజయం సాదించానని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని తప్పని సరిగా నెరవేరుస్తానని, తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం ముందుకు సాగుతూ విద్య,వైద్య,వ్యాపారా రంగాలలో పురోగతి సాధిస్తానని ఆయన వెల్లడించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో



ఉంటానని, తాను ఇచ్చిన మాట ప్రకారం అన్ని నెరవేరుస్తానని ఆయన మరోసారి గుర్తుచేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని మనోహర్ రెడ్డి కోరారు. ఇదిలావుండగా మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలుపొందగానే ప్రభుత్వం వెంటనే సెక్యురిటి బందోబస్తు కల్పించింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 3): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన కృష్ణయాదవ్ (35) ద్విచక్రవాహనంపై పరిగి వైపు వెళ్తుండగా మండల పరిధిలోని బొట్లవని గిరిజన ఆశ్రమ పాఠశాల దగ్గర వైశాలీ అనే బాలికను ఢీకొట్టాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని వారిని కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే కృష్ణయాదవ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కృష్ణయాదవ్ హోంగార్డుగా హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తుండేవాడని తెలిసింది. ప్రమాదంలో బాలిక ఎడమ కాలికి స్వల్పగాయాలైనట్లు పోలీసులు తెలిపారు. బాలికల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జిల్లా స్థాయి భగవద్గీత పోటీలలో ప్రతిభ కనబర్చిన చిన్నారులు కాత్యాయిని, జాహ్నవి



వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03): జిల్లా కేంద్రంలోని సంకల్ప్ విద్యాపీఠం పాఠశాలలో ఆదివారం విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్త పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బంట్వారం మండల కేంద్రానికి చెందిన చిన్నారి వసువుల కాత్యాయని ప్రాథమిక స్థాయిలో మొదటి బహుమతి సాధించగా, పూర్వ ప్రాథమిక స్థాయిలో చిన్నారి జాహ్నవి ప్రథమ బహుమతి సాదించారు. కళాశాల సాయిలో తాండూరు చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి మహేందర్ ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ... జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన వారు. ఉత్తీర్ణత పొందిన వారు ఈ నెలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్త పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్న వయస్సు నుంచే భవద్గీత శ్లోకాలను కంఠస్తం చేయించడంతో పాటు జీవన విధానంలో అనుసరించేలా చేసి వారిని సన్మార్గంలో పయనించేలా చూడాలని సూచించారు. భక్తి భావం కలిగి ఉంటే ఉన్నత లక్ష్యాలను సైతం చేరుకుంటారని. అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలతారెడ్డి, గౌరవ అధ్యక్షులు బందియ్య, జిల్లా నాయకులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవంత్ రెడ్డి గెలుపుతో విజయోత్సవంలో మునిగితేలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



బొంరాస్‌పేట్,మేజర్‌న్యూస్(డిసెంబర్03):మండల పరిధిలోని బొంరాస్‌పేట్, తుంకిమెట్ల,చౌదర్‌పల్లి,నాగిరెడ్డిపల్లి, కొత్తూరు, బురాన్పూర్, మదనపల్లి గ్రామాలలో కొడంగల్ ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి గెలువడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలుపు సంబరాలు జరుపుకున్నారు.అదే విధంగా మెట్లకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయకృష్ణ కు రేవంత్ రెడ్డి గెలుపుతో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనసన్మానం చేసి నాయకులు వాడవాడల డిజె తో తిరుగుతూ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహనాయుడు,పార్టీ గ్రామ అధ్యక్షుడు దశరథ యాదవ్, రాంగోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు హాజీ బాబా, వి ఎస్ ఎస్ చైర్మన్ మల్లేశం నాయుడు, షావుకారి చిన్న సత్తయ్య ,కేటి రాములు, వెంకటయ్య,హనుమంతు తదితరులున్నారు.

## మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

★పార్టీ శ్రేణులతో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు యస్.నారాయణ్ రెడ్డి



పెద్దేముల్,మేజర్‌న్యూస్(డిసెంబర్03):పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపుర్,జనగాం, పెద్దేముల్ గ్రామాలలో విజయోస్తవ సంబరాలు జరుపుకుంటున్న పార్టీ శ్రేణులు, అభిమానులు నాయకులు,గ్రామాలలో బానా సంచ లతో డప్పు వాయిద్యాలతో పెద్దయెత్తున జరుపుకున్నారు. తాండూరు ఎమ్మెల్యే గా మనోహర్ రెడ్డి విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంబాపుర్ కృష్ణా రెడ్డి,మైపుస్, యాదప్ప,డప్పు కృష్ణ,జనగాం లో శివ కుమార్, పెంట ప్ప,నర్సింహ,రాములు, యాదప్ప,ఇంకా ముఖ్య నాయకులు, పెద్యేముల్ లో ఎల్లా రెడ్డి,ప్రవీణ్ కుమార్,జితేందర్ రెడ్డి, శోబమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మార్పుకు పట్టం కట్టిన ప్రజలు..



- షాద్‌నగర్‌లో వీర్లపల్లి జోరు.. కాంగ్రెస్ కార్యకర్తల హోరు..
- సంబురాల్లో మునిగితేలిన పార్టీ శ్రేణులు
- ప్రజా విజయమన్న వీర్లపల్లి శంకర్





షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు మార్పుకు పట్టం కట్టారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజల్లోకి వచ్చిన కాంగ్రెస్‌కు జననీరాజనం పలికారు. బీఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొట్టి షాద్‌నగర్‌లో హస్తం హవ్వాను కొనసాగించారు. వీర్లపల్లి జోరు.. కాంగ్రెస్ కార్యకర్తల హోరు అన్నట్లు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాల్లో మునిగితేలారు. బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్‌కు 70,689ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు 77,817ఓట్లు వచ్చాయి. ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డికి 31,651ఓట్లు పోలవ్వగా బీజేపీ అభ్యర్థి అందె బాబయ్యకు 8,164ఓట్లు పడ్డాయి. బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్‌పై వీర్లపల్లి శంకర్ 7128ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ విషయాన్ని ఎన్నికల అధికారులు ప్రకటించగానే నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు సంబురాల్లో మునిగితేలారు. ఎన్నికల అధికారుల నుంచి నియామకపత్రాన్ని అందుకున్న వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్‌కు బయలుదేరారు. నియోజకవర్గ ముఖద్వారమైన తిమ్మాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొత్తూరు, నందిగామ మీదుగా షాద్‌నగర్‌కు భారీ ర్యాలీగా బయలుదేరారు. ముఖ్యకూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఇది ప్రజల విజయమని, పదేళ్ల అహంకారానికి, దోపిడికి మధ్య జరిగిన యుద్ధంలో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. రజక జాతిని గుర్తించిన రేవంత్‌రెడ్డి తనకు టిక్కెట్ కేటాయించారని, ప్రజలు ఆదరించి కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి గెలిపించారన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు దుర్మార్గపు అవినీతి, అక్రమాల పాలనకు చమరగీతం పాడారని, నియోజకవర్గ ప్రజలకు 24గంటలపాటు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ప్రజల సహకారంతో ఎన్నో పోరాటాలు చేశామని, సమస్యలు తెలుసుకున్న తాము సమస్యల పరిష్కారంకోసం కష్టపడి పని చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో సామాజిక వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, అలాంటి సమయంలో తనను గుర్తించిన కాంగ్రెస్‌పార్టీ అవకాశం కల్పించి విజయానికి దోహదంచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రివర్గంలోకి ప్రసాద్ కుమార్....?

**-ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 2వ సారి గెలిచిన ఎమ్మెల్యేలుగా ప్రసాద్ కుమార్,మల్‌రెడ్డి రంగారెడ్డి -ఎస్సీ కోటాలో ఉమ్మడి జిల్లా నుంచి మొదటి ప్రాధాన్యత ప్రసాద్ కుమార్‌కు ఇచ్చే అవకాశం -ప్రసాద్ కుమార్‌కు రెండూ సార్లు ఎమ్మెల్యే,ఒక సారి మంత్రిగా పనిచేసిన అనుభవం**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్03)ః రాష్ట్ర మంత్రివర్గంలోకి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను తీసుకునే అవకాశం కనిఫిస్తుంది. ఉమ్మాడి రంగారెడ్డి జిల్లా కోటాలో ప్రసాద్ కుమార్‌కు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం కనిపిస్తుంది. అంతేకాకుండా ఆయన రెండూ సార్లు ఎమ్మెల్యేగా,ఉమ్మాడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండటం కలిసివచ్చే అవకాశం ఉంది.ఉమ్మాడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ గెలిచిన స్థానాల్లో వికారాబాద్ ప్రసాద్ కుమార్,ఇబ్రాహీంపట్నం మల్ రెడ్డి రంగారెడ్డి ఇద్దరూ మాత్రమే సీనియర్ ఎమ్మెల్యేలు.కాని ప్రసాద్ కుమార్‌కు ఎస్సీ కోటాలో మంత్రి పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తుంది.అంతేకాకుండా సీఎంగా రేవంత్‌రెడ్డిని నిర్ణయిస్తే ఆయన గెలిచిన నియోజకవర్గం ఉమ్మాడి మహబుబ్‌నగర్ కోటాలోకి వెళ్తుంది.దీంతో ఉమ్మాడి రంగారెడ్డి జిల్లా కోటాలో ప్రసాద్ కుమార్ మంత్రి అవకాశలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## రేవంత్‌రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 3): అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణను పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. మెట్లకుంట గ్రామం నుంచి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి 653 మెజారిటీ రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు ప్రతీ కార్యకర్త విజయమని, కార్యకర్తల క్రుషి ఫలితంగానే రేవంత్‌రెడ్డి గెలుపు సాధ్యపడిందన్నారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ విజయోత్సవ ర్యాలీని కార్యకర్తలు, నాయకులు నిర్వహించారు. టపాసులు పేల్చుతూ ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంగోపాల్‌రెడ్డి, దశరథ్‌యావ్, హాజీబాబా, మల్లేశంనాయకుడు, రఘుపతిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బాబుమీయ, శ్యామయ్యయాదవ్, సావుకారి చిన్నసత్తయ్య, హన్మంతు, వెంకటయ్య, శివయాదవ్, వినోద్, బైరమ్ అశోక్ పాల్గొన్నారు.



## మహేశ్వరం ప్రజలు తీర్పు సబితమ్మకే

**ఐదవ సారి ఎమ్మెల్యేగా ఘన విజయం సబితారెడ్డి**





బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 03); మహేశ్వరం నియోజకవర్గం లో 26,320 ఓట్ల భారీ మెజార్టీతో మహేశ్వరం నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి ఘన విజయం సాధించారు. ఆదివారం నాడు జరిగిన తెలంగాణ సాధారణ ఎన్నికల్లో ఆమె రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా గెలుపు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తనపై పూర్తి విశ్వాసాన్ని ఉంచి భారీ ఆదిత్యతో గెలిపించిన ప్రజలందరికీ సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం కష్టించి పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని పేర్కొన్నారు. తన బలం బలగం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలే అని వారి ఆశీర్వాదాలు ఎప్పటికీ తనతోనే ఉంటాయని అన్నారు. ప్రజా ప్రతినిధులకు పార్టీ నాయకులకు అనుబంధ సంఘాల నాయకులకు సబితా రెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఎలక్ట్రానిక్స్, ప్రింట్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి తనయులు యువ నాయకుడు కార్తిక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శిలు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ గౌడ్ ఘన విజయం...

**బీఆర్ఎస్ గెలుపుతో రాజేంద్రనగర్‌లో అంబరాన్ని అంటిన సంబురాలు**




రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 3):బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ లో నాలుగో సారి ఘన విజయం సాధించారు.ఆయన తన సమీప బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి పై 32097వేల ఓట్ల మెజార్టీతో గెలుపొంది రికార్డ్ సృష్టించారు. బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి రెండో స్థానంలో ఉండగా,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కస్తూరి నరేందర్ ముదిరాజ్ మూడో స్థానానికి పరిమితం అయ్యారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మొత్తం 5,81,937 మంది ఓటర్లు ఉండగా 3,24,9917 ఓట్లు పోలయ్యాయి.ఇందులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ కి 1,21,734 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి బిజెపికి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి 89,638 వేల ఓట్లు వచ్చాయి.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కస్తూరి నరేందర్ ముదిరాజ్ కు 82,057 వేల ఓట్లు రాగా ,మజ్లీస్ అభ్యర్థి ఎం.స్వామి యాదవ్ కు 25,670 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాష్ గౌడ్ భారీ మెజార్టీ గెలుపొందడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం గులాబీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.ప్రధాన రహదారిలో బాణాసంచా కాలుస్తూ జై ప్రకాష్ అన్న అంటూ జై బీఆర్ఎస్ అంటూ తమ ఆనందాన్ని వెలిబుచ్చారు.బీఆర్ఎస్ పార్టీకి ఘనవిజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంబరాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీని ఆదరించి ఓట్లు వేసిన ప్రజలందరికి కృతజ్ఞతలు

**సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓటు వేసిన పార్టీ కార్యర్తలకు, ప్రజలకు ఆయన ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.

# నాలుగోసారి విజయం సాధించిన ప్రకాష్ గౌడ్

**-మరింత సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు - ప్రజల ఆశీర్వాదంతోనే నాలుగోసారి గెలిచాంఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 3):రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాలుగోసారి గెలుపు జెండా ఎగురవేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా బరిలో దిగిన ఆయన భారీ మెజార్టీతో విజయకేతనం ఎగురవేశారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా రాజేంద్రనగర్ నుంచి పోటీ చేసిన ఆయన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి పై 32,096 ఓట్ల ఆధిక్యం తో విజయం సాధించారు. మొత్తం అన్ని రౌండ్లలో కలిపి ప్రకాష్ గౌడ కు 1,21,734 ఓట్లు వచ్చాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక స్థానం ఉంది. చేవెళ్లలో అంతర్భాగమైన రాజేంద్రనగర్ లో 2009 నుంచి ప్రకాష్ గౌడ్ వరుసగా గెలుపొందుతున్నారు. ఈ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారు. లోకల్, నాన్ లోకల్, పేద, మధ్యతరగతి, రిచ్ అనే తేడా లేకుండా మమేకమై ఉంటారు. మొదటినుంచి యువ నాయకుడు బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి గెలుస్తుడని గట్టి నమ్మకంతో ఉన్న రాజేంద్రనగర్ లో బీఆర్ ఎస్ ఘన విజయం సాధించింది. కారు జోరుకు ఏ దశలోనూ అడ్డే లేకుండా పోయిందంటే ఈ నియోజకవర్గంలో ఓటింగ్ సరళి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి మాస్ ఇమేజ్ ఉన్న రాజేంద్రనగర్ తొలి నుంచీ ప్రకాష్ గౌడ్ ది పై చేయానే చెప్పాలి. తాజాగా జరిగిన ఎన్నికల్లో బిజెపి నుంచి తోకల శ్రీనివాస్ రెడ్డి గట్టి పోటీ ఇస్తాడని భావించారు. అయితే 5 రౌండ్లు మినహా తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ గౌడ్ పై పై చేయి సాధించలేదు. మణికొండ మున్సిపాలిటీ చైర్మన్, కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ గండిపేట్ మండలంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గట్టి పోటీనే ఇచ్చారు. గండిపెట్ మండలంలోని ఆరు రౌండ్ లలో రెండో రౌండ్లో కస్తూరి నరేందర్ ఆదిపత్యం ప్రదర్శించారు. మణికొండలో కస్తూరి నరేందర్ అనుకున్నంత స్థాయిలో ఓట్లు రాబట్ట లేకపోయారు.మూడు పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేశాయి. ఇంటింటికి తిరిగి ప్రజలను కలిశాయి. తమకే ఓటు వేయాలని కోరాయి. అయినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారు. ప్రజల నాడి పట్టడంలో ప్రకాష్ గౌడ్ దిట్ట . ఈ మేజిక్‌తోనే ఆయన గెలుపు ఈజీ అయింది. అటు నియోజకర్గంలో ప్రతి బస్తీ, కాలనీలో ప్రతి వ్యక్తికి ప్రకాష్ గౌడ్ సుపరిచితుడు. ఈ ఛరిష్మా, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంతో అందెవేసిన చేయికావడంతో ప్రకాష్ గౌడ్ గెలుపు ఈజీ అయింది. ఫలితాలకు ముందు ఎగ్జిట్ పోల్స్ రిలీజ్ కావడం, అయినా ఎమ్మెల్యే మాత్రం ఎంతో దీమాగా గెలుపు తమదేనంటూ చివరి వరకూ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపారు. గతంలో 3 సార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఉన్న పట్టుతో గెలుపు ప్రకాష్ గౌడ్ వశం అయింది. ఎంతో టఫ్‌గా ఉంటుందనుకున్న ఫలితం సునాయాసంగా




ప్రకాష్ గౌడ్ ను వరించింది. దీంతో పార్టీ కార్యకర్తల్లో ఫుల్ జోష్ నెలకొంది. ప్రతి వీధిలో సంబురాలు జరుపుకుంటున్నారు. రాజేంద్రనగర్ గడ్డ ప్రకాష్ అన్న అడ్డా అంటూ నినాదాలు చేస్తూ కార్యకర్తలు స్వీట్స్ పంచుకుంటూ బాణా సంచా కాల్చి సంబురాలు చేసుకుంటున్నారు. ఎన్నికల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన ప్రకాష్ గౌడ్ కు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈ. మల్లయ్య ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.★ నాలుగో సారి ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలుప్రకాష్ గౌడ్...రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు తనను ఆదరించారని తెలిపారు.తన గెలుపునకు సహకరించి నిండు మనసుతో ఆశీర్వదించినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టారన్నారు.కానీ ప్రజలు మార్పు కోరుకున్నారు. తెలంగాణ అభివృద్ధి లో అలుపెరగని పోరాటం చేసాం. ప్రతిపక్ష పాత్ర పోషించనున్నాం. శక్తి వంచన లేకుండా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. ఈ గెలుపు ప్రజలదని పేర్కొన్నారు. ఎంతో నమ్మకంతో ఎన్నికల్లో తనను గెలిపించినందుకు, రాజేంద్రనగర్ ప్రజలు తన విజయానికి కష్టపడిన బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని వారి సేవకే పూర్తిస్థాయిలో అంకితమై పని చేస్తానని స్పష్టం చేశారు.ఒక్కో పార్టీకి పోలైన ఓట్లు ఇలా..ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుండి చివరి రౌండ్ వరకు బీఆర్ ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ ఐదు రౌండ్లు మినహా ప్రతీ రౌండ్ లోనూ ఆధిక్యం సాధించారు. మొత్తంగా ప్రకాష్ గౌడ్ కు 121, 734 ఓట్లు పోలవగా, రెండవ స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి 89,638 ఓట్లు పోలయ్యాయి. మూడవ స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ కు 82057 ఓట్లు పోలయ్యాయి. గండిపేట్ మండలం, సులేమాన్ నగర్, శా పురం లలో ప్రకాష్ గౌడ్, శంషాబాద్, మైలార్ దేవ్ పల్లి, అత్తాపూర్ డివిజన్లో తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదిక్యాన్ని ప్రదర్శించారు. గతం లో కంటే మైనార్టీ ఓట్లు 20, 000 మజిలీస్ పార్టీకి తక్కువగా పోలయ్యాయి.మొత్తంగా 32096 ఓట్ల మెజార్టీతో ప్రకాష్ గౌడ్ విజయం సాధించారు.

# అభివృద్ధి ప్రదాత కాబట్టి అందుకే గెలుపు

**30వ డివిజన్ కార్పొరేటర్ ప్రమీల యాదగిరి ముదిరాజ్**





బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 03); తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అభివృద్ధి ప్రదాతగా ఇటు మీర్ పేట్, అటు బడంగ్ పేట్ మునిసిపాలిటీల ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న సబిత ఇంద్రారెడ్డి గెలుపు పట్ల మీర్పేట్ 30వ , 31వ డివిజన్ కార్పొరేటర్లు ప్రమీల యాదగిరి ముదిరాజ్, విజయలక్ష్మి రాజ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రహదారులు సెంట్రల్ లైటింగ్ సిస్టం చెరువుల సుందరీకరణ లాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ కావలసిన నిధులను సమకూరుస్తూ ప్రగతి పథంలో పురోగమిస్తున్న స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మరోసారి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సబిత ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉంటారని జనప్రియ మహానగర్ కార్పొరేటర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కామేష్ రెడ్డి,భూపేష్ గౌడ్, వి. నరసింహారెడ్డి, రాజు ముత్రాజ్, రమేష్ రెడ్డి , జనప్రియ మహానగరం జనం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజక వర్గం ఎమ్మెల్యేగా ప్రకాశ్‌గౌడ్ గెలుపు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 3)ః తెలంగాణ శాసన సభ ఎన్నికల ఫలితాలలో భారీ మెజార్టితో రాజేంద్రనగర్ నియోజక వర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రకాశ్‌గౌడ్ 1,19,647 ఓట్లతో గెలుపోందారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం మొత్తం ఓట్లు 5,81,937 ఉండగా బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ 1,19,647 ఓట్లు, బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డికి 87,803 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ ముదిరాజ్‌కి 80,407 ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, నా గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, స్థానికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి భారీ మెజార్టితో గెలిపించిన ందుకు మీ వెంట ఉండి, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. నియోజకర్గంలోని ఎలాంటి సమస్యలు ఉన్నా తమకు తెలపాలని కొరారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రకాశ్‌గౌడ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం

**సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్03):తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా బాలాపూర్, మల్లాపూర్ లో సంబరాలు జరుపుకున్న టిపిసిసి సెక్రెటరీ యేలిమేటీ అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.బిఆర్ఎస్ కుటుంబ పాలనకు ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని అన్నారు.కర్ణాటక ఫలితాలు తెలంగాణలో ఫలించాయని దీమా వ్యక్తం చేశారు.6గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బంగారు సత్యనారాయణ, జల్ పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు హైమద్ బామ్,వంగేటీ మధుసూదన్ రెడ్డి, జంపయ్య, బాలు నాయక్, సాదిక్, జంగయ్య, సతీష్ గౌడ్,భాస్కర్ శ్రీనివాస్, మహేందర్, ఆంజనేయులు,శ్రీధర్, చారి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.